

ఎస్ఎస్ తాడ్వాయి: మాట్లాడుతున్న బడే నాగజ్యోతి



వాజేడు: రైతులకు స్వాగతం పలుకుతున్న అధికారులు



వెంకటాపురం(ఎం): మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గణేశ్

కేసీఆర్ పాలనలోనే రైతుల అభివృద్ధి

ఎస్ఎస్‌తాడ్వాయి: సీఎం కేసీఆర్ పాలనలోనే రైతుల అభివృద్ధి సాధ్యమైందని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. శనివారం మండలంలోని నార్లాపూర్, నర్సాపూర్, తాడ్వాయి రైతు వేదికల్లో రైతు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాడ్వాయిలో నిర్వహించిన కార్యక్రమానికి జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగజ్యోతి, ఎంపీపీ వాణిశ్రీలు హాజరై రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. డీఎంహెచ్ఓ, మండల స్పెషలాఫీసర్ అప్పయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, రైతుబంధు మండల కోర్డినేటర్లు దీడ్డి మోహన్‌రావు, తాటి రాంచందర్, జీసీసీ డైరెక్టర్ పులుసం పురుషోత్తం, ఏఈఓ రవికుమార్, సర్పంచుతు సర్పంచ్ ఇర్ప సునీల్, మోహనరావ్, ఊకె మౌనిక నాగేశ్వర్‌రావు, గుర్ర రమ, ఉప సర్పంచ్ ఇంద్రారెడ్డి, సాంబయ్య, రైతులు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): మండల పరిధిలోని మరికాల, ఆలుబాక, పాత్రాపురం క్లస్టర్లలోని రైతు వేదికల వద్ద రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా రైతు దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతు వేదికల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాయం రమణ, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీలు కొండపర్తి సీతదేవి, గార్లపాటి రవి, సర్పంచ్‌లు సత్యవతి, పూజారి ఆదిలక్ష్మి, నర్సింహమూర్తి, తహసీల్దార్ అంటి నాగరాజు, ఎంపీడీఓ అద్దూరి బాబు, మండల వ్యవసాయ అధికారి గుంటక నర్సింహరావు, ఏఈఓ శ్యామ్ , ప్రియాంక, రైతులు తదితరులు ఉన్నారు.

వాజేడు: మండల పరిధిలోని పేరూరు, చెరుకూరు, వాజేడు రైతు వేదికల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ వచ్చిన సందేశాన్ని ఏఈఓలు హరీష్, రాధిక, జాఫర్ రైతులకు చదివి వినిపించారు. రైతు దినోత్సవ వేడుకలను మండల ప్రత్యేకాధికారి సర్దార్ సింగ్, తహసీల్దార్ సయ్యద్ సర్వర్, ఎంపీడీఓ విజయ, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, ఆర్ఐ రాజు దగ్గర ఉండి పర్యవేక్షించారు. మండల కేంద్రంలో రైతులు అధికారులు రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించగా చెరుకూరు రైతు వేదిక వద్ద మండల ప్రత్యేకాధికారి సర్దార్ సింగ్ , తహసీల్దార్ సయ్యద్ సర్వర్ రైతులకు స్వాగతం పలికారు.

ఏటూరునాగారం: మండలంలోని శంకరాజుపల్లి రైతు వేదిక కార్యాలయంలో రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ వేడుకలకు శంకరాజుపల్లి సర్పంచ్ శకుంతల ముకుందరావు, రొయ్యూర్ సర్పంచ్ సమత ఈశ్వర్, ఎంపీడీఓ కుమార్, డీటీ రాహుల్, ఆత్మ బీటీఎం రామదాసు, ఏఈఓ ఈశ్వర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో రైతులకు మేలు

వెంకటాపురం(ఎం): రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో రైతులకు మేలు జరుగుతుందని అదనపు కలెక్టర్ వైవీ.గణేశ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించిన రైతు దినోత్సవ సంబురాలకు ఆయన హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలతో రైతులకు లబ్ధి జరుగుతుందన్నారు. రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రుద్రమదేవి, ఎంపీపీ బుర్ర రజిత, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీపతి, తహసీల్దార్ మంజుల, ఏఓ కల్యాణి, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ కూరెల్ల రామాచారి తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం(కె): ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు



వాజేడు: మాట్లాడుతున్న ఏఈఓ రాధిక



ఏటూరునాగారంలో..

నూతన పద్ధతులు పాటించాలి



కన్నాయిగూడెం: మాట్లాడుతున్న పీఓ అంకిత్

ఏటూరునాగారం: రైతులు నూతన పద్ధతుల్లో వ్యవసాయ చేయడానికి శ్రీకారం చుట్టాలని, శాస్త్రవేత్తల సలహాలను తీసుకొని నూతన వంగడాలను సాగు చేసి ఆదర్శంగా నిలవాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో తెలంగాణ ఆవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సామాజిక ఆస్పత్రి నుంచి రైతు వేదిక వరకు డప్పుచప్పుళ్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు రైతు బీమా, రైతు బంధు పథకాలతో లబ్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి, ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఏపీఓ వసంతరావు, ఏడీఏ శ్రీధర్, సర్పంచ్‌లు రామ్మూర్తి, దొడ్డ కృష్ణ, ఎంపీటీసీ శ్రీలత దేవేందర్, ఏఓ వేణుగోపాల్, ఏఈఓ రాజు, పలు గ్రామాలకు చెందిన రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: మండలంలోని రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి జైసింగ్ అధ్యక్షతన నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకలకు ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ అంకిత్, రైతు బంధు జిల్లా కో ఆర్డినేటర్ పల్లా బుచ్చయ్య, గ్రాంథలయ చైర్మన్ గోవిందనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఓ అంకిత్ మాట్లాడుతూ.... రైతులు లాభదాయకమైన పంటలను సాగు చేయాలన్నారు. వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. డీపీఓ వెంకయ్య, వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, తుడుందెబ్బ నాయకుడు పొడెం బాబు, ఎంపీటీసీ నర్సక్క, సర్పంచ్‌లు మౌనిక, శారద ప్రభాకర్, నారయణ, ఎంపీటీఓ పనిచంద్ర, తహసీల్దార్ ఎండీ.సలీమ్, ఎస్సై సురేష్, డీటీ రామ్‌సింగ్, ఆర్ఐ గణేష్, నాయకులు కావిరి చిన్నికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న లక్ష్మీనారాయణ

మంగపేట: మండలంలోని కొత్తూరుమొట్లగూడెంలో జరిగిన అగ్నిప్రమాద సంఘటనలో రెండు ఇళ్లు పాక్షికంగా దగ్ధమయ్యాయి. దీంతో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ మండల పార్టీ అధక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఇండ్లు దగ్ధమైన బంగారు నగేష్ కుటుంబానికి రూ.2000, పొదెం పాపయ్య కుటుంబానికి రూ.3000 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, వెంకట్‌రెడ్డి, జగదీష్, శ్రీహరి, వేణు, తిరుపతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

మండలంలోని కొత్తూరుమొట్లగూడెంలో అగ్నిప్రమాద బాధితులను కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పరామర్శించారు. బాధిత ఒక్కో కుటుంబానికి రూ.2000 చొప్పున నగదును పార్టీ అనుబంధ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కోడెల నరేష్, మండల నాయకులు కారుపోతుల నర్సయ్యగౌడ్, ఎంపెల్లి సమ్మయ్య, ముత్తినేని ఆదినారాయణ, చాద మలయ్య, నరేందర్, దామెర సారయ్య, యానయ్య, భగవాన్‌రెడ్డి, అశోక్, సతీష్, దయాకర్‌రెడ్డి, నర్సయ్య, బాబు, పాపయ్య, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం



విగ్రహాలను తీసుకువస్తున్న గ్రామస్తులు

కన్నాయిగూడెం: మండలంలోని లక్ష్మీపురంలో బొడ్రాయి ప్రతిష్ఠానోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం విగ్రహాల ప్రతిష్ఠ, సమూహిక హోమాలు, కుంకుమ పూజ చేశారు. సర్పంచ్ కొట్టే ఉమామహేశ్వరిపాపరావు దంపతులు, గ్రామస్తులు హోమం చేపట్టారు.

ఒర్రె చదును పనుల అడ్డగింత

ఏటూరునాగారం: మండలంలోని మానసపల్లి శివారు ప్రాంతంలో నీటి ఒర్రె పేరుతో ఉన్న భూమిని రొయ్యూర్ గ్రామానికి చెందిన పూజారి ఈశ్వరయ్య, అతడి కుమారుడు రాధాకృష్ణలు కలిసి కబ్జా చేస్తున్నారని, వారిపై కేసు నమోదు చేయాలని రైతులు సోయం కన్నయ్య, నర్సయ్య, భిక్షపతి, కృష్ణలు వాపోయారు. తమకు పట్టాలు ఉన్నాయని, ఆ భూమికి కబ్జా చేస్తే ఊరుకునేది లేదని భూమి చదును పనులను రైతులు శనివారం అడ్డుకున్నారు. తమ భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాలం శ్రీను, తాటి బుచ్చయ్య, వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



భూమి చదును పనులను అడ్డుకున్న రైతులు

వేడుకలకు ఆదరణ కరువు

మంగపేట: మండలంలోని రైతు వేదికల్లో నిర్వహించిన రైతు దినోత్సవం వేడుకలకు రైతుల నుంచి దరణ కరువైంది. తెలంగాణ అవతరణ దశబ్ధి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని మంగపేట, తిమ్మంపేట, రాజుపేట, కత్తిగూడెం రైతు వేదికల్లో రైతు దినోత్సవం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో 1700 మంది రైతుల నుంచి 2300 రైతులు ఉండగా ఒక్కో రైతు కేంద్రం వద్ద సుమారు 120 నుంచి 150 మంది వరకు పాల్గొన్నప్పటికి అందులో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, బీఆర్ఎస్ నాయకులే ఎక్కువగా కనిపించడం విశేషం. ఇదిలా ఉండగా కార్యక్రమంలో పాల్గొన్న కొందరు రైతులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు నిలిచి పోయాయని, కొనుగోలు చేసిన ధాన్యంలో క్వింటాకు 05 నుంచి 08 కేజీల వరకు తాలు పేరుతో మిల్లర్లు నిలువు దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క పక్క తరుగు లేకరుండా ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం చెపుతుండగా అధికారులు మిల్లర్ల దోపిడీని అరికట్టక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ తుల రవి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏఓ చేరాలు, ఎంపీడీఓ శ్రీధర్, ఎంపీఓ శ్రీనివాస్, ఏఈఓ మహేష్, మౌనిక, మంగపేట ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ తోట రమేష్, వైస్‌చైర్మన్ కాడబోయిన నరేందర్, డైరెక్టర్ నర్రా శ్రీధర్, లక్ష్మణ్‌రావు, డేగల అదినారాయణ, శేషగిరిరావు, లలితమ్మ రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం



ములుగు రూరల్: బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



వెంకటాపురం(ఎం)లో..



ఏటూరునాగారంలో ..



ములుగు: బడిబాట కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీదేవిసుధీర్‌యాదవ్

ములుగు: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవిసుధీర్‌యాదవ్ అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన బడిబాట కార్యక్రమం డీఈఓ పాణిని, జెడ్పీ పాఠశాల హెచ్ఎం విజయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించగా ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మన ఊరు-మనబడి ద్వారా దశల వారీగా పాఠశాలలను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 125 పాఠశాలల్లో మన-మన బడి పథకం కింద అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నతమైన విద్య అందిస్తున్న విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలన్నారు. డీఈఓ పాణిని మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో ఇంటింటా సర్వే చేపట్టి బడీడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి విజయమ్మ, సమగ్రశిక్షణ కో ఆర్డినేటర్లు బద్దం సుదర్శన్‌రెడ్డి, రాజు, సాంబయ్య, ఎంఈఓ శ్రీనివాసులు, ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు ఆదిరెడ్డి, సర్వన్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, విద్యార్థుల తల్లితండ్రులు సహకరించి అడ్మిషన్లు చేయాలని గోవిందరావుపేట మండలం చల్వాయి మండల పరిషత్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుంజ రాజేశ్వర్‌రావు, సమ్మిరెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. విద్యాశాఖ తరుపున ఏర్పాటు చేసిన కరపత్రాలను ఇంటింటా తిరుగుతూ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్, రామరాజు, సమ్మయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాసరావు, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని శంకరాజుపల్లి సర్పంచ్ అనుముల శంకుతల ముకుందరావు, బీఆర్ఎస్ నాయకుడు డొంగిరి రాంబాబు అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని శంకరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల హెడ్మాస్టర్ కమలాకర్, ఉపాధ్యాయులు, సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చదువితేనే భవిష్యత్ ఉంటుందన్నారు. ఎస్ఎంసీ చైర్మన్ నూకల లక్ష్మీనారాయణ, వైస్ చైర్‌పర్సన్ రమాదేవి, వార్డు మెంబర్ రాంబాబు, సత్యం, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గం లక్ష్మీకాంత్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విజయలక్ష్మి, శిరీషా రాణి, సునిత, స్రవంతి, శాలిని, అంగన్‌వాడి టీచర్లు లక్ష్మినర్సమ్మ, భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పరిధిలో హెడ్మాస్టర్ ఆర్ఎస్ స్వామి, ఉపాధ్యాయులు కలిసి బడి బాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు హేమలత, సృజనరాణి, సీఆర్‌పీ సత్యారావు పాల్గొన్నారు. అదేవిధంగా ఆకులవారి ఘణపురంలో నూతన అడ్మిషన్లను ఎంఈఓ సురేందర్ స్వీకరించి విద్యార్థులను బడిలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దేవులపల్లి సత్యనారాయణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే రామన్నగూడెం, శివాపురం గ్రామాల్లో బడిబాట చేపట్టి విద్యార్థులను బడిలో చేర్పించారు.

మండలంలో 'బడిబాట'

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు హెచ్ఎం జనగాం బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించిన బడి బాట కార్యక్రమాన్ని సర్పంచ్ మేడబోయిన అశోక్ శనివారం ప్రారంభించారు. మండలంలోని నర్సాపూర్‌లో బడిబాట కార్యక్రమాన్ని జెడ్పీటీసీ గై రుద్రమదేవి ప్రారంభించారు. ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పీఎస్ హెచ్ఎం సలేంద్రం, ఎస్ఎంసీ చైర్మన్ చీకూర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



శంకరాజుపల్లిలో..



ఏటూరునాగారం: అడ్మిషన్లు స్వీకరిస్తున్న ఎంఈఓ



రామన్నగూడెంలో..

సంద బాబు మృతి బాధాకరం



పరామర్శిస్తున్న తస్లీమా

వెంకటాపురం(ఎం): రచయిత, సంఘ సంస్కర్త సంద బాబు మృతి బాధాకరమని ములుగు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన సంద బాబు కేన్సర్ వ్యాధితో బాధపడుతూ శుక్రవారం మృతిచెందగా బాధిత కుటుంబాన్ని శనివారం తస్లీమా పరామర్శించారు. బాబు అంత్యక్రియల్లో తస్లీమాతో పాటు ములుగు జేఏసీ జిల్లా అధ్యక్షుడు ముంజాల భిక్షపతి, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్, మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

క్లుప్తంగా

చేయూత



ఏటూరునాగారం: తెలంగాణ ఉద్యమ వీరుడు, అమరుడైన పంజాల కుమారస్వామి కుమార్తె వివాహానికి బీఆర్ఎస్ నాయకులు రూ.26వేల 500ల నగదు ఆర్థిక సాయంగా శనివారం మండలంలోని ఎక్కెల గ్రామంలో అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న కుమారస్వామి అనారోగ్యంతో గతంలో మృతి చెందాడు. ఈ మేరకు ఆయన కుమార్తె పంజాల మహేశ్వరి అభిలాష్ వివాహానికి హాజరై ఆశీర్వదించామన్నారు. వారి కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కూనూరు అశోక్, ఖాజాపాషా, కూనూరు మహేష్, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీసలీం, కుమ్మరి స్వప్న చంద్రబాబు, కందగట్ల శ్రీను, ధన్నపునేని కిరణ్, దడిగల సమ్మయ్య, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, కొండాయి చిన్ని, ఈసం స్వరూప, గాదే జయకృష్ణ, పాలకుర్తి విజయ్, తాళ్లపెల్లి మోహన్, సప్పిడి రాంనర్సయ్య, మాదరి రాంబాబు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని వినతి



ఏటూరునాగారం: మండలంలోని దొడ్ల కొత్తూరు గ్రామంలో గ్రామ అవసరాల కోసం కేటాయించిన భూమిని అందె నాగమ్మ భర్త హబీబ్‌ఖాన్ అనే వ్యక్తి కబ్జా చేశారని గ్రామస్తులు అజ్మీర శంకర్, మందపెల్లి సత్యం, తిప్పనపల్లి రవీందర్ అన్నారు. ఈ మేరకు గ్రామస్తులు శనివారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏపీఓ వసంతరావుకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామంలో గుడి, బడి, అంగన్‌వాడీ కేంద్రం కోసం గ్రామస్తులంతా కలిసి భూమిని కేటాయించి పక్కన పెట్టుకున్నామని, దీనిని అందె నాగమ్మ కబ్జా చేసి వేరే వారికి విక్రయించారన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తారసింగ్, రాజేష్, కామేష్, చక్రి, రామయ్య, లక్ష్మయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బియ్యం, నగదు అందజేత



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన రసూల్‌బీకి రూ.2వేల నగదు, 50కిలోల బియ్యాన్ని బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ముఖ్య అతిథిగా వీ మార్ట్ యజమాని ఎండీ.ఆయూబ్ ఖాన్ హాజరై మాట్లాడుతూ.. ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ ద్వారా ఎంతో మందికి సమయానికి రక్తం అందిస్తున్నారన్నారు. అలాగే నిరుపేదలకు, ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా సాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వహీద్, నాయకులు మెరుగు హరీష్, ఖాజాపాషా, బండపల్లి సంతోష్, తడక సుమన్, యర్రమనేని సతీష్, వద్ది నరేష్, కొయ్యల సతీష్, గడ్డం వినయ్, కొండగొర్ల రాజేష్, మనోహర్‌చారి, రాజు, క్రితిష్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



శ్రీనివాస్(ఫైల్)

మంగపేట: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రం పరిధిలోని పొదుమూరులో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పొదుమూరుకు చెందిన కుప్ప శ్రీనివాస్(35) అనే వ్యక్తి వారం రోజుల క్రితం వాజేడు మండలం పూసరు బ్రిడ్జి వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపయాడు. తలకు బలమైన గాయం కావడంతో కోమాలోకి వెళ్లాడు. వెంటనే ఏటూరునాగారం ఏరియా ఆస్పత్రిలో చేర్పించగా వైద్యుల సూచన మేరకు వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ఎంజీఎంలో వైద్యం పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య స్వరూప, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.